క్లుప్తంగా

జగనన్న పాలవెల్లువతో ఆర్థికాభివృద్ధి

ఫిరంగిపురం: జగనన్న పాలవెల్లువతో పాడిరైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మెంటార్ పశువైద్యాధికారి పీర్‌అహ్మద్ అన్నారు. మండలకేంద్రంలోని ఫిరంగిపురం, వేమవరం, రేపూడి గ్రామాల్లో పాడి రైతులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పీర్ అహ్మద్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువలో భాగంగా పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆవులు, గేదెలు కొనుగోలు చేసేందుకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా అప్పటికే వారికి పశువులు ఉన్నట్లయితే వాటికి మేతఖర్చుల కోసం రుణాలు అందజేస్తున్నామన్నారు. సమావేశంలో పాడిరైతులకు రుణాలపై అవగాహన కల్పించి దరఖాస్తులు పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. రూట్ ఇంచార్జి తులసీబ్రహ్మం, ఏపీఎం సుజాత, కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనంపై అవగాహన అవసరం

మంగళగిరి: చిత్రలేఖనం పట్ల ప్రతి ఒక్కరూ సృజనాత్మకత కలిగి ఉండాలని కేఎల్‌యూ డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు అన్నారు. కార్పొరేషన్ పరిధి యర్రబాలెం డాన్‌బాస్కో ఉన్నతపాఠశాల ఆవరణలో శనివారం కేఎల్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షనల్ యాక్టివిటీస్ (సీఈఏ) ఆధ్వర్యంలో 7,8,9 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనంపై అవగాహన కల్పించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించారు. బాలికలకు యుక్తవయస్సులో రుతుక్రమంలో వచ్చే మార్పులపై అవగాహనతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలను చప్పిడి హనుమంతరావు తెలియజేశారు. సాక్ డైరెక్టర్ సాయి విజయ్, సీఈఏఈ కో–ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సీఈఏ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైద్యంతో రోగ నివారణ సాధ్యం

ఫిరంగిపురం: ప్రకృతి వైద్యంతో రోగనివారణ సాధ్యమవుతుందని ముంబయికు చెందిన వైద్యురాలు నిరుపమ అన్నారు. స్థానిక దీనాపూర్ కళాశాలలో శనివారం రోగముక్త భారత్ నేచురోపతి కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి(పూణే) మరియు మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రకృతి వైద్యురాలు ఉమాసుందరి మాట్లాడుతూ ఆరోగ్యానికి నీరు, ఆహారం, నిద్రతో పాటు వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఆహారం తీసుకునే విధానం తెలియజేసే న్యూస్ లెటర్‌హెడ్స్, ప్రకృతి సిద్ధ ఆహారం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో రూరల్ క్రిస్టియన్ జూనియర్ కళాశాల, సెయింట్ జేవియర్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహంకాళీ దేవస్థానానికి విరాళం



తాడేపల్లిరూరల్ : దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానానికి శనివారం భక్తులు రూ.1,00,716 అందేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ కర్నూలు వాస్తవ్యులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ డైరెక్టర్ వై.సుధా కుమార్తె శ్రీ పూజారి కార్తీకరెడ్డి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.1,00,716లు అందజేశారని తెలిపారు. అనంతరం కార్తీకరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ మెంబర్లు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

విజయకీలాద్రిపై తిరునక్షత్ర మహోత్సవం



ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన త్రిదండి పెద్ద జీయర్‌స్వామి

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరంపై వున్న విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై శనివారం తిరునక్షత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకుడు పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్న జీయర్‌స్వామి వారి మంగళాశాసనాలతో పరమహంస పరివ్రాజకులు త్రిదండి పెద్ద జీయర్‌స్వామి వారికి 115వ తిరునక్షత్ర మహోత్సవాన్ని రంగరంగ వైభవంగా నిర్వహించామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆచార్యుల మంగళ శాసనాలు అందుకున్నారని తెలిపారు.



ఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



ఉండవల్లిలో చిరువ్యాపారులకు తోపుడు బండ్లు అందజేస్తున్న అంబటి రాయుడు



తాడేపల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దొంతిరెడ్డి



దుగ్గిరాలలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎంపీపీ సంతోష రూపవాణి



కొత్తబస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

ప్రజల గుండెల్లో వైఎస్సార్

- వాడవాడలా ఘనంగా దివంగత మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- మహానేత వైఎస్సార్ ఆశయసాధనకు కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రాష్ట్ర ప్రజలంతా అండగా నిలవాలి
- పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, నాయకులు



ఫిరంగిపురంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి

మంగళగిరి: చరిత్ర మరువని నేత దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం నగరంలోని పలుచోట్ల ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైఎస్సార్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయం, అనంతరం మంగళగిరి మార్కెట్‌యార్డు కార్యాలయంతో పాటు కొత్త బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్‌లో బాబూ జగ్జీవన్ రామ్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేద బడుగు బలహీనవర్గాల జీవితాలను మార్చిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. విద్య, వైద్య వ్యవస్థలో సంపూర్ణమార్పులతో పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించిన ఘనత వైఎస్సార్‌దే నన్నారు. వైఎస్సార్ లేని లోటు రాష్ట్ర దేశ రాజకీయాలలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వైఎస్సార్ గారి ఆశయసాధనకు కృషి చేస్తూ పేదల అభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లవరపు సుధారాణి, కట్టెపోగు ఉదయభాస్కర్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, పార్టీ నాయకులు ఈపూరి ఆదామ్, షేక్ హస్నన్, షేక్ సుభాని, సంకె సునీత, పాలేటి కృష్ణవేణి పాల్గొన్నారు.

నగరంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఆటోనగర్‌లోని వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి (ఎంఎస్సార్) కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ యూత్ నాయకులు గౌస్, చిన్నారి, నాగరాజు, గోపి, డోకిపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్పొరేషన్ పరిధి నవులూరు మక్కేవారిపేటలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు ఈపూరి ఆదామ్, పులి రామారావు, , వేమూరి వందనం, షేక్ హస్నన్ తదితరులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. యర్రబాలెంలో పీఏసీఎస్ చైర్మన్ తాడేకోరు రమేషబాబు, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ షేక్ షరిమ్ల, పార్టీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, పలగాని కోటేశ్వరరావు, కాపరౌతు భాస్కరరావు, రేమిణిశెట్టి గోపి, షేక్ షఫీ, సాలి బంగారయ్య పాల్గొన్నారు. యర్రబాలెం దళితవాడలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా కాజలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ అన్నపురెడ్డి బ్రహ్మాగ్గనరెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు. చినకాకానిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పార్టీ నగర అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, స్థానిక నాయకులు మర్రి వెంకయ్య, గుత్తికొండ రామకృష్ణారెడ్డి, దేశబోయిన కాటంరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ పాలన సువర్ణ అధ్యాయం

మంగళగిరి: రాష్ట్ర చరిత్రలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తెలిపారు. నగర పరిధిలోని ఆత్మకూరు విప్పటం రోడ్డులోని వైఎస్సార్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని శనివారం రాత్రి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పథకాలు అమలు చేసిన ఘనత డాక్టర్ వైఎస్సార్‌దేనన్నారు. వైఎస్సార్ ఆకస్మిక మృతి చెంది 14 సంవత్సరాలు గడచినా రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దేవుడుగా నిలిచి పూజలు అందుకోవడం ఆయన పాలన ప్రజలను ఆకట్టుకుందో తెలియజేస్తుందన్నారు. జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, మాజీ సర్పంచ్ బొమ్ము శివరామిరెడ్డి, స్థానిక నాయకులు మల్లవరపు సుధారాణి, జాలాది నాగేశ్వరరావు, మల్లవరపు రమేష్, రవి పాల్గొన్నారు.

మహానేతకు ఘననివాళి..

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలను శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తాడేపల్లి రూరల్‌లోని పెనుమాక, ఉండవల్లిలో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో ప్రముఖ క్రీడాకారుడు అంబటి రాయుడు పాల్గొని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉండవల్లిలో మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి మహానేత వర్ధంతి సందర్భంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేయగా, వాటిని వైఎస్సార్ సీపీ ఉండవల్లి కన్వీనర్ దంటు గోవర్ధన రెడ్డి, బాలాజీ రెడ్డి, అంబటి రాయుడు లబ్ధిదారులకు అందజేశారు. ఉండవల్లిలో జరిగిన భారీ అన్నదానంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డితో కలసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ పెనుమాక నాయకుడు దామేష్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శివారెడ్డి, బొక్కా నాని, భుజంగరావు, ఉండవల్లి నాయకులు కళ సంజీవరెడ్డి, పిచ్చిరెడ్డి, సంకురు వేణు, రమేష్, సాంబిరెడ్డి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

- వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లి వైఎస్సార్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజుతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ మీడియా అధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, మేకా వెంకటరామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు మున్నంగి వివేకానందరెడ్డి, తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, యూత్, రైతు, సేవాదళ్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బత్తుల దాసు, సంపూర్ణ పార్వతి, సయ్యద్ రసూల్, తుమ్మపూడి మహేష్‌రెడ్డి, బందావు రుక్మాంగరెడ్డి, కురుబుర రమేష్, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కళ్లంరాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- స్థానిక పోలీస్‌స్టేషన్ దగ్గర గల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డోలాస్‌నగర్‌లోని గుడ్‌షెపర్డ్ అనాధాశ్రమం వద్ద, సీఎస్ఆర్ కల్యాణ మండపం వద్ద వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కేశి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి రూరల్ ప్రాంతంలో ఇప్పటం, చిర్రావూరు, గుండిమెడ, ప్రాతూరు, కొలనుకొండ, కుంచనపల్లి, మెల్లెంపూడి తదితర ప్రాంతాల్లో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షుడు పాటిబండ్ల కృష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్, రూరల్ యువజన నాయకులు మున్నంగి వివేకానందరెడ్డి, ఇప్పటం సొసైటీ ప్రెసిడెంట్ మేకా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.
- తాడేపల్లి పట్టణ పరిధిలోని డోలాస్‌నగర్‌లో వైఎస్సార్ హెల్త్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ మానస, పట్టణ యువజన అధ్యక్షుడు మహేష్‌లు దివంగత మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రికి విచ్చేసిన రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఫిరంగిపురంలో...

ఫిరంగిపురం: ప్రజాస్వామ్యపరిరక్షణకు దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన కృషి ఎనలేనిదని నియోజకవర్గ ఇంచార్జి కత్తెరసురేష్ కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని పలుప్రాంతాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల కార్యాలయం వద్ద రాజన్న చిత్రపటానికి సురేష్‌కుమార్, బత్తుల బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోలస బస్టాండ్ సెంటర్‌లో రెండువేల మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, కె.చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, సయ్యద్ హబీబుల్లా, పి.జేమ్స్ ఇన్నయ్య, జి.చంద్రం, మెల్కియా, మేడాబాబు, షేక్.అబ్దుల్ గఫార్, బి.శ్రీనివాసరెడ్డి, పి.రఘు, యల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల వ్యాప్తంగా 18 గ్రామాల్లో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రలను శనివారం ఎంపిపి దానబోయిన సంతోషరూపవాణి, జడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, వృద్ధులు పండ్లు పంపిణీ నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, మైనార్టీ నాయకులు షేక్ సుభాని, సర్పంచ్‌లు బాణావత్ ఖుషీబాయి, కొరితూల పద్మావతి, ఉన్నం ఝాన్సీరాణి, ఇత్తడి రమేష్‌బాబు, దాసరి సుందరమ్మ, పాటిబండ్ల కృష్ణప్రసాద్, కొండూరు సుధారాణి, విశ్వనాథపల్లి ఉమాదేవి పాల్గొని నివాళులర్పించారు.



పెనుమాక వైఎస్సార్ సెంటర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న అభిమానులు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, గంజి చిరంజీవి, దొంతిరెడ్డి వేమారెడ్డి

చిరస్మరణీయుడు మహానేత డాక్టర్ వైఎస్సార్

మేడికొండూరు: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని మందపాడు వరగాని వెలవర్తిపాడు, పేరేచర్ల, విశదల, గుండ్లపాలెం, డోకిపర్రు, కొర్రపాడు, పాలడుగు, తదితర గ్రామాల్లో మహానేత విగ్రహాలకు నివాళులర్పించి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మేడికొండూరులో జరిగిన కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్‌లు పాల్గొని, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, పార్టీ మండల కన్వీనర్ తాళ్లూరి వంశీక్రిష్ణ, షేక్ బాజీ, కొరివి చెన్నయ్య, సొసైటీ చైర్మన్‌లు పాములపాటి వీరయ్య, గాలిబ్, చంటి, బాజీ, అర్జునరావు, కొరివికిషోర్, బుర్రా వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పునాది వేసిన మహానేత

తాడికొండ: సంక్షేమానికి పునాది వేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా తాడికొండ, తుళ్ళూరు మండలాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్ళూరు, పెదపరిమి, తాడికొండ, పొన్నెకల్లు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తుళ్ళూరులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ తుళ్లూరు అధ్యక్షుడు ఆలోకం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, కొప్పుల శేషగిరిరావు, శృంగారాపాటి సందీప్, రమణారెడ్డి, తాడికొండ ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, బొర్రా వెంకటేశ్వరరెడ్డి, పప్పుల సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ నందిగం సురేష్ ఆధ్వర్యంలో...

తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలోని తన నివాసంలో ఎంపీ నందిగం సురేష్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి చిరునామా, పేదల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన మరణించినా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారన్నారు. ఆయన బాటలో నడుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అండగా నిలిస్తున్నాడని కొనియాడారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కంతేరులో దిగంవత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సర్పంచ్ మహేష్ బాబు, తుళ్ళూరులో సొసైటీ అధ్యక్షుడు నాయుడు నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అన్నదాతలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

26 మంది రైతులకు రూ. 2 కోట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి: రైతు పక్షపాతి ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) స్పష్టం చేశారు. నగరంలోని బ్యాంకు కాలనీ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పరిధిలో 26 మంది రైతులకు మంజూరైన రూ.2కోట్ల వ్యవసాయ రుణాలను శనివారం ఎమ్మెల్యే ఆర్కే ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రైతులంతా అండగా నిలవాలన్నారు. వ్యవసాయం దండుగ అని వ్యాఖ్యానించిన చంద్రబాబుకు చెంపపెట్టులా వ్యవసాయం పండుగ అని నిరూపించిన ఏకైక నాయకుడు దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం సహకరించేలా సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఇంటి వద్దకే రైతులకు అన్ని సౌకర్యాలు సమకూర్చేలా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, పీఏసీఎస్ చైర్మన్ అర్ల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళీకామాతకు సారె సమర్పణ

మంగళగిరి: నగరంలోని రాజీవ్ గృహకల్ప రోడ్డులో వేంచేసియున్న శ్రీ కాళీకామాత అమ్మ వారికి వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వాసవీ వనితా క్లబ్ ప్రతినిధులు గాదంశెట్టి సుజాత, టి.సుజాత, కొనకళ్ల రమాదేవి, ఎం.సుజాత, ఎం.శ్రీదేవి, ఎం.పుష్పలతలు హాజరయ్యారు.

151 మందికి నూతన పింఛన్లు పంపిణీ



పింఛన్ నగదు అందజేస్తున్న కత్తెర సురేష్‌కుమార్, బత్తుల బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ కత్తిరేణమ్మ

ఫిరంగిపురం: అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం 151మందికి నూతనంగా మంజూరైన పింఛన్లను కత్తెర సురేష్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డిలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగతనేత రాజశేఖరరెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు.జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, ఎస్.హబీబుల్లా, డి.సురేష్, కె.చిన్నప్పరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇరువురు దివ్యాంగులకు నూతన పెన్షన్లు...

మంగళగిరి: నగరంలోని టిడ్కో గృహసముదాయంలో నివాసం ఉంటున్న ఇరువురు దివ్యాంగులకు నూతనంగా మంజూరైన వికలాంగ పెన్షన్లను శనివారం సచివాలయ సిబ్బంది అందజేశారు. ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్న బెజ్జం శివదుర్గ, అక్కల వెంకటేశ్వరమ్మలు చిన్నతనం నుంచి దివ్యాంగులు. గత కొంతకాలం క్రితం టిడ్కో నివాసాలకు మారారు. టిడ్కో గృహసముదాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) దృష్టికి వీరి పెన్షన్ల సమస్యను తీసుకు రాగా వెంటనే స్పందించిన ఆయన సాంకేతిక సమస్యను పరిష్కరించి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. స్పందించిన అధికారులు దివ్యాంగులు బెజ్జం శివదుర్గ, అక్కల వెంకటేశ్వరమ్మలకు శనివానం వార్డు అడ్మిన్ జయశ్రీ, వెల్ఫేర్ సెక్రటరీ నజియాలు పెన్షన్‌లు అందజేశారు.

డొంక రోడ్ల నిర్మాణం చారిత్రాత్మకం

మేడికొండూరు: మేడికొండూరు మండలంలో డొంకరోడ్ల నిర్మాణం ఒక చారిత్రాత్మక అధ్యాయంగా నిలిచిపోతుందని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని డోకిపర్రు గ్రామంలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన పలు రహదారులను ఆయన శనివారం ప్రారంభించారు. జడ్పీటపీసీ సభ్యుడు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, సర్పంచ్ కొండే పోగు సామ్రాజ్యం, ఎంపీటీసీ శ్రీవాసరావు, ఎంపీడీఓ ప్రభాకర్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.